సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 30, ఆగస్టు 2024 పేజీలు - 8


# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



భువనగిరి, మేజర్‌న్యూస్ : రెండవ తిరుపతిగా విరాజిల్లుతున్న ప్రముఖ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం భువనగిరి పట్టణం లోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించి స్వామి వారి దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాష్ట్ర గవర్నర్‌ను పూర్ణ కుంబాభిషేకంతో తోడ్కోని స్వామి వారి ఆశీర్వాదంలను అందజేసారు. రాష్ట్ర గవర్నర్ ప్రత్యేక పూజలో పాల్గోన్నారు. ముందుగా స్దానిక ఎమ్మెల్యే మిగతా 2లో

# కొలనుపాక జైన, సోమేశ్వర దేవాలయం సందర్శించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### స్వాగతం పలికిన ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కి స్వాగతం పలికిన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా నేడు ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని చారిత్రాత్మక అతి పురాతనమైన జైన్ మందిర్, శ్రీ సోమేశ్వర దేవాలయాల సందర్శన కోసం జిల్లాకు విచ్చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా స్వాఘతం పలికారు. శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని, అభిషేక పూజలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్. వేద పండితులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో రాష్ట్ర గవర్నర్‌కు స్వాగతం పలికారు. తొలుత దేవాలయం ముందు బతుకమ్మలు, బోనాలు, కోలాటలతో మహిళలు స్వాగతం పలికారు.

# నాగార్జునసాగర్ 26 గేట్లు ఎత్తివేత



హాలియా, మేజర్‌న్యూస్ : సాగర్ ప్రాజెక్టు జలాశయం నుంచి జాలు వారుతున్న కృష్ణమ్మ స్వయగాలను బీర బీరామంటూ పరిగెడుతూ పరవళ్ళు తొక్కుతూ పర్యాటకులను సందడి చేస్తుంది. నాగార్జున సాగర్ 26 గేట్లు నుంచి జాలు వారుతున్న నీళ్లను చూసి కనులారా తిలకిస్తున్నారు. 26 గేట్లను ఎత్తి నీటిని 2.65 .904 దిగువకు వదులుతున్న అధికారులు ఇన్ఫ్లో 3.14. 910 క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 3.14 .910 క్యూసెక్కులు కొనసాగుతుంది. ప్రస్తుతం నీటిమట్టం 590 అడుగులు కాగా. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.

# మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సామెల్

8లో

# సీజనల్ వ్యాధుల పట్ల రానున్న మూడు నెలలు జాగ్రత్తగా ఉండాలి

### పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### అవసరంలేకున్నా కేసులను రెఫర్ చేస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పాటు మున్సిపల్ పంచాయతీ అధికారులు రానున్న మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వైద్యాధికారులు, ప్రత్యేక అధికారులు, తదితరులతో సీజనల్ వ్యాధులు, ఇతర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జ్వరాలపై ఆయన మాట్లాడుతూ ఏ గ్రామం, ఏ ప్రాంతం నుండి ఎక్కువగా జ్వరాలు వస్తున్న వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఆశా, అంగన్వాడీతో పాటు ఏఎన్ఎంలు వారికి కేటాయించిన విధుల సమయంలో గ్రామంలోనే ఉండాలని, మిగతా 2లో

# బొట్టుగూడ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతాం

### ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు పోవాలి

### ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యున్నత స్థానాల్లో ఎంతోమంది ఉన్నారు

### రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**నల్గొండ జిల్లా బ్యూరో**

సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు పోవాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బొట్టుగూడ పాఠశాలకు ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నాయని, 1952లో ప్రారంభమైన ఈ పాఠశాలలో అనేకమంది మేధావులు, ఇంజనీర్లు, అధికారులు, డాక్టర్లు చదువుకున్నారని, అలాంటి పాఠశాల అద్దె భవనంలో ఇరుకు గదుల్లో నిర్వహిం చడం తనను కలిచివేసిందని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా మూడు కోట్ల రూపాయలతో బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. రాబోయే ఆరు సంవత్సరాల కాలంలో తెలంగాణలోనే బొట్టుగూడ ఉన్నత పాఠశాలను చూసేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విధంగా పాఠశాల నిర్మాణాన్ని చేపడుతామని తెలిపారు. గతంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కలబూశాలకు సైతం నూతన భవనం నిర్మించిన తర్వాత కళాశాల విద్యార్థుల సంఖ్య 3000కి పెరిగిందని, పాఠశాలలు, కళశాలల్లో అన్ని వసతులు కల్పిస్తే సహజంగానే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. మిగతా 2లో

సూర్య



# ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ ఉత్సవాలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని సింగారం గ్రామంలో గ్రామ ఆడబిడ్డ జగజ్జనని జగన్మాత గ్రామదేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మదేవి బోనాల పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామస్తులు ఆత్మీయతలో అమ్మదీవేనలతో అంగరంగవైభవంగా బోనాలను అలంకరించి అమ్మవారికి బోనం పెట్టి మొక్కులను సమర్పించికున్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు,గ్రామ పేద్దలు,భక్తలు అధిక సంఖ్యలో పాల్గోని అమ్మవారి దీవేనలు పోంది తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం బోనాల ఉత్సవాలు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

శ్రావణ మాసం చివరి గురువారం సందర్భంగా మునుగోడు మండల



కేంద్రంలో బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.గురువారం మునుగోడు మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి మహిళలు బోనాలు అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు చంద్రమౌళి,పాలకూరి పరమేష్, పాలకూరి లక్ష్మయ్య,మాధగోని కిరణ్,వేముల వెంకన్న, అయితవోని వెంకన్న, పాలకూరి శేఖర్, అయితగోని నరసింహ, పాలకూరి సుఖేందర్,పాలకూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు మండల కేంద్రంలో శ్రావణ మాసం ముగింపు సందర్భం



గా గురువారం మాల కులస్తులు ముత్యాలమ్మ బోనాల పండుగ వేడుకలను భక్తి శ్రద్ధలో ఘనంగా జరుపుకున్నారు.మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలతో బ్యాండ్ చప్పులతో నృత్యాలు చేస్తూ ముత్యాలమ్మ దేవాలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.మాల కులస్తులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**చింతపల్లి :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని బిఆర్ఎస్ పార్టీ



రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి అన్నారు. బోనాల సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొల్లపల్లి గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరు పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలని నల్లగొండ జిల్లా



మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్, చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి పండుగ సందర్భగా పెద్దమ్మ తల్లి,ముత్యాలమ్మ ఆలయాలలో పూజలు నిర్వహించి ప్రత్యేక బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ నక్కనమోని. ప్రేమలత పరమేశ, మాజీ వార్డు సభ్యులు నక్కనమోని శ్రీను, గ్రామ పెద్దలు దెంది వినోదమ్మ జంగిరెడ్డి, యాదవులు, నక్కనమోని నాగరాజు, చాట జంగయ్య,నర్సింహ్మా, యాదయ్య, మల్లేష్,సత్తారి, వెంకటయ్య, మహేష్, మల్లేష్, కడారి వెంకటయ్య, సాయి, శ్రీశైలం, మహేష్, యాదగిరి, మల్లేష్, రామకృష్ణ, లక్ష్మణ్, గణేష్, ప్రజలు తదితరులున్నారు.

చింతపల్లి మండల వ్యాప్తంగా గ్రామ బోనాలు వివిధ దేవాలయాల



వద్ద వివిధ గ్రామాలలో భక్తులు ఘనంగా నిర్వహించారు. గొల్లపల్లి గ్రామంలో గ్రామ బోనాలు నిర్వహించారు. గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర్ నగర్ లో ముత్యాలమ్మ తల్లికి బోనాల పండుగ సందర్భంగా నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ పార్టీల నాయకులు, గోడకొండ్ల గ్రామ ప్రజలు, వందలాది మంది మహిళలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, బంధువులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల రానున్న మూడు నెలలు జాగ్రత్తగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఒకవేళ నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జ్వరాలకు సంబంధించిన రిజస్టర్‌ను నిర్వహించాలన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య సెంటర్లలోని పనిచేసే శానిటేషన్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది డాక్టర్లు రోగులతో దురుసుగా ప్రవర్తించవద్దని ఎవరైనా అలా ప్రవర్తించినట్లయితే జిల్లా కలెక్టర్‌కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కి ఫిర్యాదు అందినట్లయితే ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 18004251442 నంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా కొన్ని ఆసుపత్రుల నుండి లేదా నేరుగా జిల్లా కేంద్ర ఆసుపత్రికి కేసులను రిఫర్ చేస్తున్నారని చికిత్స కేసులు, అవసరం ఉన్న కేసులు మాత్రమే రిఫర్ చేయాలని ప్రత్యేకించి ఆశా వర్కర్లు ఎట్టి పరిస్థితులలో నేరుగా జిజిహెచ్‌కు కేసులు రిఫర్ చేయకూడదని ఆదేశించారు. అనవసరంగా రిఫర్ చేసినట్లయితే వారి జీతం నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్ఓడి స్వరూప, ప్రత్యేక అధికారులు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపర్ ఇంటెంటెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు వీడియా కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

(మొదటిపేజీ తరువాయి)

కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జండగే, అధికారులు, భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పీసీసీ ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్,డీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవి కుమార్ తదితరలు స్వాగతం పలికినారు.

# బొట్టుగూడ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు డిఎస్సీ ద్వారా ఎంపికవుతారని అన్ని విద్యార్హతలు ఉంటాయని, ఈ విషయాన్ని మర్చిపోవద్దని తెలిపారు. సెప్టెంబర్ 12న నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో పదికి పది జిపిఎ సాధించాలని, సాధించిన వారికి తన సొంత ఖర్చులతో 50 వేల రూపాయలు బహుమతిగా ఇస్తానని, పదికి 9.7 జిపికె సాధించిన వారికి 30 వేల రూపాయలు, 9.5 జిపిఎ సాధించిన వారికి 20 వేల రూపాయల నగదును మంత్రి ప్రకటించారు. ఫిబ్రవరిలోపు పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, రెండు రోజుల్లో పాఠశాల విద్యార్థులకు తన సొంత నిధుల ద్వారా బూట్లు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులను దత్తత తీసుకొని పదికి పది జిపిఎ సాధించే విధంగా చూడాలని కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఈఓ భిక్షపతి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల హెడ్ మాస్టర్ శంకరయ్య మాట్లాడారు.

# సంగం డైయిరీ కేంద్రంని వెంటనే నిలుపుదల చేయాలి

## ఎక్స్ ఎంపిటిసి సుజాత




మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ః మిర్యాలగూడలోని శ్రీనివాస్ నగర్ దగ్గర ఏర్పాటు చేస్తున్న సంగం డెయిరి కేంద్రంని నిలుపుదల చేయాలని ప్రజా సంఘాలు, శ్రీనివాస్ నగర్ ప్రజలు కోరుతున్నారు. ఇదివరకు అదే స్థానంలో శ్రీ వెంకటేశ్వర డెయిరీ ఉండేది రోజుకు 50,000 లీటర్ల పాలను శీతలీకరణ చేసేది. దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైనాయని మూసివేశారు. దాని స్థానంలో సంఘం డెయిరి ఏర్పాటు చేసి రెండున్నర లక్షల లీటర్ల పాలను శీతలీకరణ చేసి ప్రజలకు ఆరోగ్య ముప్పు ఏర్పడుతుంది. ఈ డెయిరీ ఆనుకొని మోడల్ స్కూల్ ఉంది. ఇందులో దాదాపు 600 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. చుట్టుపక్కల గ్రామాలు కూడా దగ్గర్లోనే ఉన్నాయి. పాలశీతలీకరణ చేసినప్పుడు వాడే కెమికల్స్ వాయు కాలుష్యం జల కాలుష్యం భూగర్భ జలాలు, విద్యార్థులకు పెను ప్రమాదంగా మారుతున్నారు. ఈ సంఘం డైరీని వెంటనే నిలుపుదల చేయాలని స్థానిక సబ్ కలెక్టర్, స్థానిక ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుంది.

# కెఆర్ఆర్ కళాశాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోదాడ, మేజర్‌న్యూస్ : కేఆర్ కళాశాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు. విశ్రాంత అధ్యాపకుడు కవి శ్రీరామ కోతి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కేఆర్ఆర్ కళాశాల కోదాడకే తలమానికమని, వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్ది దేశస్థాయిలో ఎంతో ఉన్నతాధికారులుగా ప్రజా ప్రతిని దులుగా అవకాశం ఇచ్చిన కళాశాలని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మల్లయ్య మృతి



ఆత్మకూ(ఎం) మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన పంజాల మల్లయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో భాద పడుతు బుదవారం రాత్రి చనిపోవడం జరిగినది. ఈ సందర్బంగా గ్రామానిరి చెందిన పలువురు రాజకీయ నాయకులు, హమాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళ్ళులు అర్పించారు.

## నిరుపేదలకు ఆపన్నహస్తం సిఎం రిలీఫ్ ఫండ్

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరుపేదలకు ఆపన్నహస్తం సిఎం రిలీఫ్ ఫండ్ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు అన్నారు. గురువారం మండలం లోని చొల్లేడు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన చెక్కులను మాదాసు అండాలు భర్త ముషిలయ్యకు 1500/-, సింగనబోయిన నరసింహ తండ్రి సాలయ్యకు 14000 పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి చెన్నా రెడ్డి మునుగోడు మండల యూత్ అధ్యక్షులు అభ్యర్థి బెల్లి పూర్ణ చందు,గ్రామ శాఖ అధ్యక్షులు రవి,మాజీ సర్పంచులు ముప్ప రవి,జనిగల సైదులు, మాజీ ఉపసర్పంచ్ బొడ్డు శంకరయ్య సీనియర్ నాయకులు వంగూరు రామచంద్రం, చిలుముల సత్తయ్య, మిల్క్ సెంటర్ చైర్మన్ జనిగెల ముత్యాలు, చిలుముల రుద్రయ్య, కదిరే లింగయ్య,వంగూరి మారయ్య,బుడిగపాక ఏసు, బుడిగపాక ఇందిరమ్మ,బుడిగపాక కాశయ్య,బొడ్డు రవి,జినకల నరసింహ,వనం రాంబాబు, కొంక రాజు,ఉడుగుండల రాములు చిలువేరు పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి దీవెనలతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపిస్తా

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : ముత్యాలమ్మ తల్లి దీవెనలతో కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపిస్తానని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శ్రావణ మాసంలో భాగంగా గురువారం తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు తన ఇంటి నుండి ప్రత్యేక బోనంతో వచ్చిన పద్మావతి రెడ్డి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ముత్యాలమ్మ తల్లి మన గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు పేరుగాంచిన వారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ సామినేని ప్రమీల, చితకుంట్ల మంగమణి లక్ష్మీనారాయణ రెడ్డి,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, మాజీ సర్పంచ్ ఎర్రనేని వెంకటరత్నం బాబు పారా సీతయ్యలు పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలలు, గ్రామ పారిశుద్ధ్య పనుల తనిఖీ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిధిలోని తాళ్ల సింగారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, బక్క హేముల తండా లో జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను, ఏ డబ్ల్యు డబ్ల్యు సెంటర్స్,సబ్ సెంటర్లను గురువారం తనిఖీ చేసినట్లు మండల ప్రత్యేక అధికారి బాలు,ఎంపీడీవో సునీతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సకాలంలో పూర్తి చేయాలని,గ్రామలలో జరుగుతున్న పారిశుద్ధ పనుల పట్ల సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. గ్రామాలలో ప్రజలకు వ్యాపిస్తున్న విష జ్వరాల పట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ శశికళ, మండల విద్యాధికారి రాములు నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది,అంగన్వాడీ టీచర్స్,ఎంపిడబ్ల్యూఎస్ పాల్గొన్నారు.

## బాలికలు సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి

### – వ్యక్తిగత ఫోటోలు డిపీలుగా పెట్టుకోవద్దు

### – ఎస్ఐ పెరిక రవీందర్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : బాలికలు వ్యక్తిగత ఫోటోలు డీపీలుగా పెట్టుకోవద్దని డ్రగ్స్, సైబర్ నేరాలపై ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మండలంలోని అనాజిపురం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఎస్ఐ పెరిక రవీందర్ గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన నిర్వహిస్తూ ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సైబర్ మోసగాళ్ళ మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ షేక్ సలీం, అమర్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, కానిస్టేబుల్ బాలకృష్ణ, శ్రీనివాస్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



### అత్యంత వైభవంగా శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవి

## దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారము ఉత్సవాలలో భాగంగా ఉదయము గణపతి పూజ ,సర్వతోభద్ర చతుషష్టి యోగిని, వాస్తు క్షేత్రపాలక నవగ్రహ మండప పూజలు, మూలమంత్ర జపము, హెూమము, అమ్మవారికి పంచామృత అభిషేకము, దాన్యాదివాసము, పుష్పాదివాసము, పలాదివాసము, క్షయాధివాసము, మంగళహారతి, మంత్రపుష్పము పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు కట్కూరి పాండు గౌడ్, గౌరవ అధ్యక్షులు కొయ్యడ నరసింహ గౌడ్, గునిగంటి మల్లేష్ గౌడ్,తండ వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు డబ్బికార్ సాహెష్, భోగ చంద్రశేఖర్, మంగళపల్లి రాజా రమేష్, ప్రధాన కార్యదర్శి బొడిగె లింగం గౌడ్, కోశాధికారి మాటూరి రామకృష్ణ ముదిరాజ్, సహాయ కార్యదర్శిలు బొడిగె బాబు ,శెట్టి శ్రీనివాస్, కీర్తి భాస్కర్, వంగూరి పాండు, సభ్యులు కొయ్యడ చంద్రయ్య, మక్తాల పోచయ్య, చెరుకు అంజయ్య, వంగూరి పెంటయ్య, చేరాల చిన నరసింహ, రేపాక జగన్, తండ నాగేష్, దొడ్డమోని ప్రభాకర్, రామిడి జంగారెడ్డి, తండ రమేష్, తండ కిషన్ ,తండ నరసింహ, కొయ్యడ శ్రీనివాస్, కటుకూరి నరహరి, ముప్పిడి శ్రీనివాస్ ,గునిగంటి వెంకటేష్, బిజిలి కుమార్, చింతల ఓం ప్రకాష్, బింగి పాండు ,కుక్క కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు

### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిఅప్పారావు

కోదాడ, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు తప్పవు అని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.అప్పారావు, అడిషనల్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శిరీష అన్నారు. గురువారం కోదాడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణ లో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదికలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజా వేదికలో గ్రామాల వారీగా కూలీలకు చెల్లించిన వేతనాలు సక్రమంగా అందినట్లు తెలిపారు. 14వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ 16 గ్రామపంచాయతీలకు సంబంధించిన పనులకు మొత్తం ఖర్చు 4,39,97,515 రూపాయలు కాగా, కూలీల వేతనాలు 4,33,33, 709 రూపాయలు, సామాగ్రి 6,63,806, ఫారెస్ట్ 6,37,955 ఖర్చులు అయినాయి అని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీ ఈ నెల 17వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగింది అన్నారు. గ్రామానికి సంబంధించిన ఉపాధి హామీ సిబ్బందిని, కార్యదర్శులకు వారు చేసిన తప్పులను గుర్తించినట్లు తెలిపారు. కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరించడం వలన వారికి పెనాల్టీ 29,500 రికవరీ 49,164 రూపాయలు వేయడం జరిగింది అన్నారు. మస్టర్‌లలో సంతకాలు లేక నిర్లక్ష్యం వ్యవహరించిన సిబ్బందిని హెచ్చరించడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.వి. రామచందర్ రావు, ఎంపివో పాండురంగన్న, ఏ వివో లింగారెడ్డి ఏఎన్ఎం ఆశా, ఏపీవో టానియా, ఈసీ నాగేశ్వరరావు, రాఘవులు, గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య



### దివిస్ సౌజన్యంతో విద్యార్థులకు

# నోట్ బుక్స్, బ్యాగులు, వాటర్ బాటిల్ అందజేత



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోకారం జాలు కాలువ గ్రామాలలో మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దివిస్ లేబొరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 3,31,444 విలువగల నోట్ బుక్స్ స్కూల్ బ్యాగులు వాటర్ బాటిల్స్ సాండిల్స్‌లను గురువారం గ్రామపంచాయతీ కార్యదర్శి జి.సాయి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు నగేష్ మాట్లాడుతూ దివీస్ యజమాన్యం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చేస్తున్న సేవలు మరువలేనివని అంతేకాకుండా దివిస్ యజమాని చేస్తున్న సేవలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, మాజీ సర్పంచ్ మద్దెల సందీప్, సురేందర్, ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, దివిస్ అధికారులు ఎస్.సాయి, కృష్ణ, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం భూమి పూజ చేసిన వాకిటి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండలం కేంద్రంలోని వెంకటేశ్వరనగర్ కాలనీలో మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం గురువారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకటేశ్వర కాలనీలోని గణేష్ మండపం కోసము యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరియు వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి రెడ్డి సొంత నిధులతో గణేష్ మండపంకు భూమి పూజ చేసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వెంకటేశ్వరకాలనీ అభివృద్ధికి కావాల్సిన నిధులు ఎమ్మెల్యే ద్వారా తీసుకొచ్చి కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జేల్లా నరేందర్ కార్యదర్శి సభ్యులు సుధాకర్ రెడ్డి జూకంటి ముత్యాలు హౌసింగ్ ఏఈ సందీప్ రెడ్డి మోహన్ హరి నరసింహ కాలనీ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# గుట్ట ట్రాఫిక్ సీఐగా కృష్ణ భాధ్యతలు స్వీకరణ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐగా వై.కృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. రాచకొండ సీపీ కార్యాలయం నుండి యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐగా బదిలీ మీద వచ్చారు. కాగా ఇప్పటి వరకు విధులు నిర్వహించిన బీ.రవికుమార్ చర్లపల్లికి బదిలీలో వెళ్ళాడు.

# గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారు చేయాలి

### ఒక కుటుంబ సభ్యుల ఓట్లు అన్ని ఒకే వార్డ్‌లో ఉండేలాగా చూడాలి

### ప్రజాపాలన పై వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



కోదాడ, మేజర్‌న్యూస్ : గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం చిలుకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని, తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకే కుటుంబం లోని ఓట్లు అన్ని ఒకే వార్డ్‌లో ఉండేలాగా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రజాపాలన పై వచ్చే దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తదుపరి తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అన్నారు.తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న పాలే అన్నారం గ్రామానికి చెందిన రైతు జి.సోమ్లా సమస్య అడిగి తెలుసుకొని త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణ శ్రీ, సీనియర్ అసిస్టెంట్లు ప్రవీణ్ కుమార్, పుష్పలత, ఆర్ఐలు శ్వేత, సీతారామచంద్రయ్య, ఆపరేటర్లు సందీప్, రామశేషు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, రాంపల్లి దాయార గ్రామంలోని బాలవికాస్ కేంద్రంలో ఏర్పాటు చేసిన, ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణ రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు, బొకెలతో సన్మానించారు. ఈసందర్భంగా బూట్ క్యాంప్ ను ఉద్దేశించి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,భవిష్యత్తు తరాల అభివృద్ధి మహిళల పైనే ఆధారపడి ఉందని అన్నారు. మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళినప్పుడే సాధికారిక సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కుటుంబం అభివృద్ధి చెందాలన్నా, కుటుంబ సభ్యుల జీవన విధానం ఒక నాణ్యమైనదిగా కొనసాగాలన్న మహిళలే కీలకమని గుర్తు చేశారు. మహిళలలోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు ఉంటాయి కాబట్టి నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకెళ్లాలని, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ఫెలోషిప్ నాయకురాలు డాక్టర్ సల్ల సౌజన్య, యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ ఒంగోలు వెంకన్న, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కట్టుకొమ్ముగూడెం వెళ్లే రోడ్డుకు మహర్దశ

### ఆరు కోట్ల 25 లక్షల ఎస్టిమేట్‌ను ఎమ్మెల్యేకి అందజేసిన కౌన్సిలర్స్



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని సూర్యాపేట రోడ్డు హైవే నుండికట్టు కొమ్ముగూడెం వెళ్లే రోడ్డుకు మహర్దశ పట్టింది. ఆ రోడ్డుకు గత రెండు సంవత్సరాలుగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్న విషయం పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఆ రోడ్డు పరిధిలో ఉన్న వార్డు కౌన్సిలర్లను ఎస్టిమేషన్ ఇవ్వాల్సిందిగా ఇటీవల కోరటంతో గురువారం ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డికి ఆరు కోట్ల 25 లక్షల రూపాయలతో ఎస్టిమేషన్ వేసి కౌన్సిలర్లు తిప్పిరి శెట్టి సుశీల రాజు, కట్టేబోయిన శ్రీను జ్యోతిలు అందించారు. ఈ సందర్భంగా సూర్యాపేట వెళ్లే రహదారి నుండి పెరిక భవన్ మీదుగా జాతీయ రహదారి వరకు సిసి రోడ్డు, డ్రైనేజ్, ఫుట్ పాత్ కూడా ఏర్పాటు కు ప్రతిపాదనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ రహదారి 21, 22, 8,30, 31 వార్డుల గుండా వెళ్తుందని, ఇటువైపు ఉన్న ఐదు గ్రామాల ప్రజలకు కూడా ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ రహదారి పై అనేకమంది తెల్లవారుజామున సాయంత్రం వేళల్లో వాకింగ్ కు వెళ్తుంటారని ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వారి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు కోట మధు, పెండం వెంకటేశ్వర్లు పలువురు నాయకులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

# అసత్య ప్రచారాలు మానుకోవాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ, హుజూర్నగర్ నియోజక వర్గాలను అని రంగాల్లో అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గాలుగా నిలుపుకున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతిల పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రభుత్వ దౌఖానాలో 24 గంటలు వైద్య సేవలతో పాటు అన్ని రకాల మందుల తోపాటు డాక్టర్లు నియమించి ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్న ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మట్టి ఇసుక రవాణాలో జరిగిన అక్రమాలు గుర్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సహకారంతో లిఫ్టులు రిపేరు చేయించి చివరి ఆయకట్టు భూములకు నీరు అందించిన ఘనత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కాదా అన్నారు. చేస్తున్న విమర్శలు నాయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ప్రజా ప్రతినిధులు కవితను విమర్శించలేదని సాక్షాధారాలను బట్టికోర్టులు తీర్పుతెలుపుతాయన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుందని తెలిపారు ఈ సమావేశంలో నాయకులు చందు నాగేశ్వర రావు, రావెళ్ల కృష్ణారావు, కౌన్సిలర్ ఎండి ఫాతిమా కాజా, నెమ్మాది దేవమని, పారా వెంకటేశ్వర్లు, మైలారపు శెట్టి భాస్కర్, కందరబోయిన పెదవేలాద్రి, పసుపులేటి నరసింహారావు,సుంకర నాగయ్య, లైటింగ్ ప్రసాద్,ముస్తఫా పాల్గొన్నారు.



## యాదాద్రిలో వైభవంగా ఉట్లోత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు 3రోజుల పాటు ఘనంగా జరిగాయి. ప్రధాన ఆలయంలో వైష్ణవ సాంప్రదాయంగా పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఉట్లోత్సవం, రుక్మిణి కళ్యాణం నిర్వహించి శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ఆలయ అర్చకులు గురువారం పరిసమాప్తి పలికారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్లోత్సవం నిర్వహించారు. ఆలయ తూర్పురాజగోపురం వద్ద ఉట్టి కొట్టే క్రీడను ఆలయ ఆచారంగా జరిపారు. గత మూడు రోజులుగా చేపట్టిన ఉత్సవాలలో పారాయణ పఠనాలు చేపట్టారు. అనంతరం స్వామి అమ్మవార్లను వివిధ రకాల పుష్పాలతో కనులవిందుగా అలంకరించి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ సుముహూర్తమున రాత్రి వేళల్లో ఆలయ ముఖ మండపంలో రుక్మిణీ కళ్యాణం నిర్వహించారు ఆలయ అర్చకులు..ఆచార వ్యవహారాలతో కొనసాగిన వేడుకల్లో ఆలయ ఈవో భాస్కర్ రావు, ధర్మకర్త నరసింహమూర్తి, ఆలయ అధికారులు పాల్గొన్నారు. అనుబంధ ఆలయం పాతగుట్ట లోనూ, యథావిధిగా ఉట్లవేడుక, రుక్మిణీ కళ్యాణోత్సవం జరిపారు.

## బాపూజీనగర్ బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీనగర్‌లో బోనాల పండుగకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరిని ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని ఆడపడుచులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ బాబూజి నగర్ ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే బీర్ల

రాజాపేట, మేజర్‌న్యూస్ ః రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆర్థిక చేయూతనందించారు. గ్రామానికి చెందిన చెట్కూరి వెంకటేష్ కూతురు లత వివాహ ఆహ్వాన పత్రిక యాదగిరిగుట్ట పట్టణంలో ఎమ్మెల్యే నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి ఆర్థిక సహాయం అందజేశారు.



## లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలునాయక్





దేవరకొండ, మేజర్‌న్యూస్ ః ప్రతి ఒక్కరు శివుని అనుగ్రహం పొందాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. గురువారం దేవరకొండ మండలం మంగలోనిబావి గ్రామంలో లింగమయ్య పండుగ సందర్భంగా శివాలయంలో ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జానీ యాదవ్ ఉమామహేశ్వర్లు ఎరుకల అశోక్ జూలూరు గిరి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం హెడ్‌గా చందేపల్లి బిడ్డ ప్రొఫెసర్ ఎర్ర జహంగీర్



భువనగిరి(మోటకొండూర్) మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని చందేపల్లి గ్రామానికి చెందిన బిడ్డ ప్రొఫెసర్ ఎర్ర జహంగీర్ ఉస్మానియా యూనివర్సిటి బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం హెడ్‌గా విధులలో చేరినారు. 50 స్వత్సరాల ఉస్మానియ చరిత్రలో దళిత వర్గాలకు మార్గదర్శకులు ఎర్ర జహంగీర్ మాదిగ మొట్టమొదటి సారి ఈ పదవిని అందుకోవడం ఒక చరిత్ర. ఈ సందర్భంగా ఎర్ర జహంగీర్ మాటలాడుతు ఈ పదవి తను దక్కినందుకు తనకు ప్రోత్సహం అందించిన సీనియర్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లు, తన తోటి సహద్యోగులు అందరికి పేరు పేరున ధన్యవాదంలు తెల్పారు. ఈ సందర్భంగా తన విభాగంనకు తన వంతు కృషి చేస్తానని తెల్పారు. అనుడంద కళాశాలల, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులందరికి ధన్యవాదంలు తెల్పారు. తమ గ్రామానికి చెందిన బిడ్డ ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంనకు హెడ్‌గా ఉండడం ఎంతో గర్వకారణం అని తెల్పారు. అభినందనలు తెల్పారు.

## షరతులు లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలి

నడిగూడెం, మేజర్ న్యూస్, షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమఫీ వర్తింపచేయాలని సిపిఎం మండల కార్యదర్శి ,బెల్లకొండ సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరుకు గురువారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, మూసుకు వీరస్వామి,బొడ్డు ప్రసాద్, రాంబాయి ఒప్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం సంబరాలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాయిపేటలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎం.మల్లికార్జున్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. హాకి మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జన్మదినం సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ క్రీడలలో పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు గారు మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్న సరియైన సౌకర్యాలు,శిక్షణ లేక ఒలంపిక్స్‌లో మనము పథకాలు సాధించడంలో వెనుకంజలో ఉన్నామని ఇకనుంచి విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించడం ద్వారా మంచి ఆరోగ్యం పొందడమే కాకుండా నాయకత్వ లక్షణాలు, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి క్రీడలలో పథకాలు సాధించాలని కోరినారు. ఈ సందర్భంగా మాల్కం, రోపుమాల్కం మరియు క్రీడా చైతన్య రథమును ప్రారంభించడం జరిగినది. ఈ క్రీడా చైతన్య రథము పరిసర ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోకి వెళ్లి క్రీడల గురించి యోగా న్యూట్రిషన్ అవగాహన కల్పిస్తూ విద్యార్థులలో మంచి నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని గురువారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు సుమారు గంట పాటు,ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. ఆలయ అర్చకులు వేదపండితుల,వేద మంత్రోచ్ఛారణ చేత,సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ తక్కువగా ఉంది. భక్తులు లేక పోవడంతో పరిసరాలలో సందడి తగ్గింది. ఆలయంలో వివిధ ఆర్జితపూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. గురువారం వివిధ విభాగాల నుండి. 40,12,733 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.

## నేడు బీజేపీ పాడాధికారుల సమావేశం

### బోగారి అనిల్ కుమార్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యశాల, భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఉదయం 10:00గంటలకు నల్గొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరుతుంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ పాల్గొని మార్గదర్శనం చేస్తారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారు.

సూర్య



# పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న గాజుల శ్రీనివాస్



దామరచర్ల మేజర్ న్యూస్ః దామరచర్ల మండల కేంద్రంలో గురువారం నాడు మాగంటి నాగరాజు కూతురు కొడుకు నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో మిత్రులతో కలిసి పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, వాడపల్లి మాజీ సర్పంచ్ ఎలివేషన్, మాజీ సర్పంచ్ బాబు, మాజీ సర్పంచ్ సుబ్బయ్య, నరసింహారెడ్డి, మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ మేజర్ న్యూస్ః మండలంలోని సూర్యతండాలో జరిగిన ఎమ్మెల్యే బాలు నాయక్ సోదరుడు నేనావత్ నరేందర్ నాయక్ పావని రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని, నవ దంపతులను ఆశీర్వదించి కేట్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పల్స వీరమ్మ మృతి బాధాకరం

## దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ మేజర్ న్యూస్ః మండలంలోని తాటికోల్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పల్స కృష్ణయ్య భార్య వీరమ్మ మృతి బాధాకరం అని నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం తాటికోల్ గ్రామంలో వీరమ్మ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరమార్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బొడ్డు గోపాల్ గౌడ్. బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరామ్, సయ్యద్, తదితరులు ఉన్నారు.

# పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

రాజాపేట మేజర్ న్యూస్ ః రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన సుంకే సునిత, నరసింహులు కుమార్తె రష్మిత నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మీర్పేట్ మాజీ కార్పోరేటర్ గొల్లూరి అంజయ్య కుటుంబ సమేతంగా హాజరై, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి శ్రీనివాస్, రామచంద్రపూర్ మాజీ సర్పంచ్ సుంకె లక్ష్మీ కనకయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ బైరా శ్రీరాములు, గౌరాయపల్లి మాజీ సర్పంచ్ సిరికొండ సత్యనారాయణ, రాజాపేట యువజన కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు ఇంజ నరేష్, జనగామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిడ్డిగా రమేష్, ఏనుగుల ఓజాలు తదితరులు పాల్గొన్నారు.

# శాలిగౌరారంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

శాలిగౌరారం మేజర్ న్యూస్ః శాలిగౌరారంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉట్లు కొట్టె కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మొదట దేవర మూర్తులతో అనంతరం యాదవ కులస్తులతో ఉట్టు కొట్టించారు. ఉట్టు కొట్టడానికి పిల్లలు, యువకులు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శేషబట్టర్ రత్నమాచార్యులు, జగన్ మోహనాచార్యులు, శ్రీకాంత్, జ్ఞానానంద్, లయన్స్క్లబ్ చార్టర్ ప్రసిడెంట్, బి. శ్రీనివాసులు, నాయకులు కుతాటి సోమయ్య, బండారు మహేష్, తాందారు సత్తయ్య, జూలూరి శేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# చందుపట్ల గ్రామానికి ఉప్పల్ డిపో బస్ ప్రారంబం



భువనగిరి మేజర్న్యూస్ఃమండల పరిదిలోని చందుపట్ల గ్రామానికి చెందిన పలువురు విద్యార్దులు,వ్యాపారస్దులు,ఉపాధ్యాయులు వివిధ పనుల నిమిత్తం ప్రతి రోజు హైద్రాబాద్కు పోతున్న సందర్భంగా గ్రామ పెద్దల కోరిక మేరకు ఉప్పల్ డిపోకు చెందిన డిపో మేనేజర్ హరికిర్తీ శ్రీనివాస్ శర్మ స్పందించి గురువారం ఉప్పల్ డిపో నుంచి సికింద్రాబాద్ టూ చందుపట్ల డిస్టిక్ బస్ రోజుకు 3 సార్లు విడతల వారిగా రావడం జరుగుతందని తెల్పారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు, వ్యాపారస్దులు ఆనందం వ్యక్త పరిచినారు.ఈ సందర్భంగా గ్రామము తరుపున ధన్యవాదంలు తెల్పారు.ఈ కార్యక్రమములో పిఏసిఎస్ చైర్మన్ మందడి లక్ష్మి నరసింహరెడ్డి,మాజీ చైర్మన్ బల్గూరి మధుసుధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ చిన్నం పాండు,తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా మేజర్ ధ్యాన్ చాంద్ జయంతి

భువనగిరికలెక్టరేట్ మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భారతీయ హకి మాంత్రికుడు మరియు హకి క్రీడలలో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ఒకరైన మేజర్ ధ్యాన్ చాంద్ జయంతిని పురష్కరించుకుని యాదాద్రిభువనగిరి జిల్లా యువజన క్రీడల కార్యలయం భువనగిరి ఆద్వర్యంలో నిర్వహించినారు.ఈ సందర్భంగా గెలుపోందిన క్రీడాకారులకు బహుమతులను అందజేసారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పాల్గోని మాటలాడుతు ఒలింపిక్స్ క్రీడలలో మన దేశానికి మూడు బంగారు పతకాలను అందించిన గొప్ప హకీ క్రీడాకారుడు అని కొనియాడినారు.విద్యార్దులు చదువుతో పాటు క్రీడా రంగంలో తమ నైపుణ్యంను ప్రదర్శిస్తు,రాబోయె రోజులలో జాతీయ అంతర్జాతీయ స్దాయిలో యాదాద్రిభువనగిరి జిల్లా నుండి పాల్గోన్ని పధకాలను తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమములో అధికారి కె.ధనంజనేయులు,ఎస్.జి.ఎఫ్ సెక్రటరి బాలకృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి,పి.ఇ.టి పి.డిలు తదితరులు పాల్గోన్నారు.

# మృతిని కుటుంబ సభ్యులకు కెఎచ్ఆర్ ఫౌండేషన్ ఆర్దిక సహాయం

ఆ్మకూర్(ఎం) మేజర్న్యూస్ఃమండల కేంద్రంలో నివసిస్తున్న నీరుపేద కుటంబానికి చెందిన గీత కార్మికుడు పంజాల మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయంను తెలుసుకున్న కెఎచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ కొప్పుల హరిదీప్ రెడ్డి సౌజన్యంతో రూ॥5వేల ఆర్దిక సహాయంను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. అనంతరం మాజీ మండల బీఆర్ఎస్ రైతు సమన్వయ సమితి కో అర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.ఈ కార్యక్రమములో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు కోరే వెంకన్న,మండల బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి,మండల బీఆర్ఎస్ నాయకులు గనగాని మల్లేశం,నాయకులు నాతి రాజు,పోన్నగిని జహంగీర్,పంజాల కృష్ణమూర్తి,తదితరులు పాల్గోన్నారు.

# పులిచింతలకు పెరిగిన వరద ప్రవాహం




చింతలపాలెం మేజర్ న్యూస్ః నాగార్జునసాగర్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తుండడంతో పులిచింతల ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతుంది. నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉండండంతో ప్రాజెక్టు అధికారులు 12 రేడియల్ గేట్లు 3 మీటర్లు, ఒక గేటు 2 మీటర్లు ఎత్తి క్రిందకు నీటిని విడుదల చేస్తున్నారు. గురువారం సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టిఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 41.3387 టిఎంసీలుగా ఉంది. పూర్థిస్థాయి నీటిమట్టం 175 అడుగులకు గాను ఇప్పటివరకు నీటిమట్టం 172.07 అడుగులకు చేరింది. ఇన్ఫ్లో 2,62,434 క్యూసెక్కులు కాగా ప్రాజెక్టు రేడియల్ గేట్ల ద్వారా 3,01,248 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా ప్రాజెక్టు ఎడమవైపున ఉన్న విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పాదన కొనసాగుతుంది. పులిచింతల విద్యుత్ కేంద్రం పూర్తి సామర్థ్యం 120 యూనిట్లు కాగా నాలుగు యూనిట్ల నుండి 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని ఎస్ఈ దేశ్యా నాయక్ తెలిపారు. విద్యుత్ ఉత్పాదన కోసం 16,000 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు.

# కందుల వారిగూడెం గ్రామ పంచాయతీని సందర్శించిన ఎంపీడీవో

నేరేడుచర్ల మేజర్ న్యూస్ః మండలంలోని కందులవారి గూడెం గ్రామ పంచాయతీని నేరేడుచర్ల ఎంపీడీవో సుందర్రెడ్డి గురువారం సందర్శించి ఎపిపిసి ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీ, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో డ్రైనేజీ పారిశుద్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై అవగాహన సదస్సు

నేరేడుచర్ల మేజర్ న్యూస్ః నేరేడుచర్ల మండలం నేరేడుచ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఉత్తమ్పద్మావతి నగర్లోని గుడిసెలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల వద్దకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్యాధికారి డాక్టర్ నాగిని ఆధ్వర్యంలో గురువారం సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ అవగాహన సదస్సుల్లో హెల్త్ అసిస్టెంట్ నరసయ్య, ఏఎన్ఎం రేణుక, అశా వర్కర్లు, తులసి, రజిత, సిపిఐఎంఎల్ మాస్లైన్ హుజూర్నగర్ కన్వీనర్ వాస పల్లయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ పివైఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్, పిడిఎస్యు నియోజకవర్గ కన్వీనర్ వినయ్, మరియమ్మ, సత్తెమ్మ, మాలాంబి, ఫాతిమా మల్లేశ్వరి, వెంకటేశ్వర్లు, ఖాసిం, విజయ్, అనురాధ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 56 శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

నేరేడుచర్ల మేజర్ న్యూస్ః జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. గురువారం ఆయన నేరేడుచర్లలో బీసీ ముఖ్య నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ జనాభాలో 12 శాతం ఉన్న ఎస్సీలకు రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించారని, అలాగే గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ ఉన్నదని 56 శాతం ఉన్న బీసీలకు ఎందుకు కల్పించడ లేదని, ఆయన ప్రశ్నించారు. బీసీల మధ్య ఐక్యత లేకపోవడం వలనే ఇలా జరుగుతుందన్నారు. సమావేశంలో మఠంపల్లి మండల సిసిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, బీసీ హక్కుల సాదన సమితి నాయకులు రావుల సత్యం, ఊదర వెంకన్న పాల్గొన్నారు.

సూర్య

30-08-2024 శుక్రవారం

# మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సామెల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రీడలను ప్రోత్సహించినట్టయితే విద్యార్థి విద్యార్థినులు క్రీడాకారులుగా రాణిస్తారని, స్పోర్ట్స్ కోటాలో వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు పోలీస్ ఉద్యోగాలలో వెంపటి గ్రామమే ఆదర్శమని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై సైతం దృష్టి సారించాలని రెండు రోజులపాటు జరగనున్న క్రీడల్లో రాణించే విద్యార్థులకు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలియజేశారు. తొలుత జాతీయ జెండా ఎగుర వేశారు. మార్చ్‌ఫాస్ట్‌లో విద్యార్థుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, ఎంఈఓ లింగయ్య, తునికి సాయిలు, దాయం విక్రం రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి పెద్దపీట

## చిన్న మాదారంలో సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన

### రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



కనగల్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిన్న మాదారం గ్రామంలో 33/11 కెవి సబ్‌స్టేషన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి లింక్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. త్రాగునీరు, సాగునీరు ఏర్పాట్లకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. త్వరలోనే ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. రైతులకు నేటి వరకు లక్ష నుండి రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రకటించామన్నారు. అంతకుముందు చిన్న మాదారం హై స్కూల్‌ను సందర్శించి పాఠశాల అభివృద్ధి కోసం తన సొంత నిధులతో కలర్లు, వంటగది పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వికలాంగురాలు అయిన పాఠశాల విద్యార్థినికి ట్రై సైకిల్ కోసం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ట్రాన్స్కో ఎస్సీ బాలరాజు, ఎలక్ట్రిసిటి డిఈ వెంకటేశ్వరరావు, ఆర్డీవో రవి, విద్యుత్ ఏఈ రాజశేఖర్ చారి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, భిక్షం యాదవ్, దేవిరెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం అప్పు రెడ్డి, మందడి రామచంద్రారెడ్డి, దీప వెంకట్ రెడ్డి, పోచం లింగయ్య, గోల్డ్ జగాల్ రెడ్డి, మెరుగు శివయ్య, రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వెంకట్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజావాణికి అనూహ్య స్పందన

*నల్గొండ జిల్లా బ్యూరో*





నల్గొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజావాణికి అనూహ్య స్పందన లభిస్తుంది. ప్రజావాణి ద్వారా మంత్రి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి అప్పటికప్పుడే వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం వేగవంతంగా నిర్వహించడం, మంత్రి స్వయంగా వ్యక్తిగత సమస్యలు, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కాకుండా, అవసరమైన చేయూతనందిస్తూ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాకు యూరియా అవసరం ఉందని వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ మంత్రి దృష్టికి తీసుకురాగా జిల్లాకు తక్షణమే నాలుగు వేల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో 250 కోట్ల రూపాయలను ఆర్ అండ్ బి రహదారులకు మంజూరు చేయడం జరిగిందని ఇంకా రావాల్సిన 165 కోట్లను త క్షణమే మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో రవి, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, డిప్యూటి డిఎంహెచ్‌వో వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*



ఓటరు జాబితా మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారథి అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులతో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా తయారీ ప్రచురణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు మ్యాపింగ్ అంశాలపై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా మ్యాపింగ్‌ను నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమాన్ని వారంలోపు పూర్తి చేయడంతో పాటు ఆర్డీవోలు వెంటనే ఎంపీడీవలతో సమావేశాలను ఏర్పాటు చేసి ఓటరు జాబితా మ్యాపింగ్, మర్జింగ్‌లపై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. వచ్చే నెల 10 నాటికి ముసాయిదా పూర్తి చేయాలని, ఓటరు జాబితా, పోలింగ్‌కేంద్రాల గుర్తింపుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్పటి వరకు 37శాతం ఓటరు జాబితా మ్యాపింగ్ పూర్తయిందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారథి మాట్లాడుతూ తప్పులు లేని ఓటర్ల జాబితాను పునరుద్దరించాలని, ఓటరు జాబితా మ్యాంపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని వచ్చే నెల 5 నాటికి పూర్తి సిద్ధంగా ఉంచాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ మురళీ, ఇతర అధికారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మండలం నిడమనూరు త్రిపురారం మండలానికి చెందిన లిసీఎం రిలీఫ్ ఫండ్‌కి అర్హులైన వారికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ నాగార్జున సాగర్ లోని తన నివాసంలో ఈరోజు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి. ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి. నిడమనూరు మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై అగాయత్యాలకు పాల్పడితే కఠినంగా శిక్షించాలి

## కోదాడ నియోజకవర్గంలో ఈవ్ టీజింగ్‌ను అరికట్టడానికి షీటీమ్స్ బాగా పని చేయాలి

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ పట్టణం తోపాటు కోదాడ డివిజన్ స్థాయి పోలీస్ షీ టీమ్స్ కార్యాలయాన్ని గురువారం కోదాడ శాసన సభ్యులు పద్మావతి రెడ్డి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదాడ పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు భద్రత కల్పించడంలో భాగంగా షీ టీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా మంచి పరిణామం అని, నియోజకవర్గంలో మహిళా వేధింపుల కేసులు ఒకటి కూడా వినిపించవద్దన్నారు. మహిళలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్ ను సమర్థవంతంగా అణచివేయాలని, మహిళలు స్వేచ్ఛగా తిరిగే వాతావరణం కల్పించాలని పోలీసులను కోరారు. ఇంట్లో, పని చేసే చోట, కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో ఏదోరకంగా ఆడవారికి అవమానం జరుగుతూనే ఉన్నది, దాడులు జరుగుతూనే ఉన్నాయని , అలాంటి సంస్కృతి మారాలని ఒక మహిళగా అవేదన వ్యక్తం చేశారు. మహిళను గౌరవించాలి, ఆమెకు తగిన ప్రాధాన్యం ఉండాలని అన్నారు. మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి, ఫిర్యాదులపై త్వరగా స్పందించి బాధిత మహిళలకు బరోసా కల్పించాలని కోరారు. కళాశాలలు, కాలనీలు, అపార్ట్మెంట్స్, గ్రామాల్లో మహిళా భద్రత, షీటీమ్స్ కార్యకలాపాలను విస్తృతంగా అవగాహన కల్పించాలని స్థానిక పోలీసులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో సూర్యాపేట కేంద్రంగా షీటీమ్స్ పని చేస్తున్నాయని, మెరుగైన భద్రత కల్పించడం ఈవ్ టీజింగ్ అరికట్టడానికి కోదాడ సబ్ డివిజన్ లో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాముఅని, పూర్తి స్థాయి రక్షణ కల్పించడం పోలీసు లక్ష్యం అన్నారు. షీటీమ్స్ సిబ్బంది కళాశాలలు, కాలనీల్లో మహిళా భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు, ఈవ్ టీజింగ్ జరిగే ప్రాంతాలు గుర్తించి సాధారణ పౌరుల్లాగా కలిసిపోయి ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిలు గుర్తించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. మహిళా దాడులకు సంభందించిన మహిళలు దైర్యంగ పిర్యా దు చేయాలి అని కోరారు. అవసరాన్ని బట్టి పిర్యాదు యొక్క వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు. పిర్యాదు చేయడానికి 8712686056 నెంబర్ కు, అలాగే డయల్ 100 కు ఫోన్ చేసి పిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి,మునిస్పల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, సిఐలు రజిత రెడ్డి, రాము, చరమంద రాజు, రామకృష్ణా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్సై లు, షీ టీమ్స్ సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.